News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :282 | ఖమ్మం | ఆదివారం నవంబర్ 23, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలంగాణ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ఖరారు?

## 26 న అధికారిక నోటిఫికేషన్ ?

*తెలంగాణలో గ్రామ పంచాయతీ వ్యవస్థ కీలక ఘట్టానికి చేరుకుంది. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు చివరి ఏర్పాట్లను పూర్తి చేస్తూ ఈ నెల 26న అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయడానికి ముహూర్తాన్ని ఫైనల్ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.*

### ఎన్నికల వేడి మొదలైంది

నోటిఫికేషన్ తేదీ ఖరారుతో గ్రామాలలో రాజకీయ ఉత్కంఠ పెరిగింది. అభ్యర్థుల సమీకరణలు, గోత్ర-సమాజాల కదలికలు, పార్టీ వ్యూహాలు వేగం పుంజుకుంటున్నాయి. డెడికేటెడ్ కమిటీ నివేదికపై తుది నిర్ణయం వచ్చే వరకూ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ మార్చడం సాధ్యం కాకపోవడం వల్లే ఈసారి పాత పద్ధతిలోనే ఎన్నికలు జరుగుతున్నాయి.

డి. వై. గిరి
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
హైదరాబాద్‌జి

### పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు

బీసీ రిజర్వేషన్ పెంపు, డెడికేటెడ్ కమిటీ నివేదిక, హైకోర్టు స్టే కారణంగా ఈసారి రిజర్వేషన్ పద్ధతిలో మార్పులు చోటుచేసుకోవడం ప్రభుత్వంకి కష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ పాత రిజర్వేషన్ మ్యాట్రిక్స్ ప్రకారంనే సర్పంచ్ వార్డు స్థానాలను ఎన్నికలు ఖరారు చేయనున్నట్లు చాలా వరకు స్పష్టత వచ్చింది. సోమవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల వారీగా రిజర్వేషన్ రోస్టర్‌ను విడుదల చేయనున్నట్లు అధికారిక వర్గాలు ధృవీకరించాయి. రోస్టర్ విడుదలతో పాటు ఎస్సి/ ఎస్టీ/ బీసీ / ఉమెన్స్ / జనరల్ స్థానాలకు సెట్ల కేటాయింపులు, గ్రామాల వారీ మార్పులు చేస్తూ తిరుగులేని రోటేషన్ వివరాలు అన్ని స్పష్టంగా అమలు చేస్తున్నారు.

### మూడు విడతలుగా పోలింగ్

సర్పంచ్ ఎన్నికలు ఈసారి మూడు విడతలుగా జరుగనున్నాయి. పోలింగ్ తేదీలు ఇలా ఉన్నాయి. డిసెంబర్ 11, డిసెంబర్ 14, డిసెంబర్ 17 వెంటనే అదే రోజు కౌంటింగ్ ఉంటుంది. జిల్లాల యంత్రాంగాలు ఇప్పటికే ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేస్తూ పోలింగ్ సిబ్బంది నియామకం, భద్రతా ఏర్పాట్లు, బూత్ విన్యాసాలను ఖరారు చేసే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం.




# మరింత గడువు ఇవ్వండి



- శాసన సభాపతికి ఎమ్మెల్యేలు దానం, కడియం విన్నపం
- మంత్రి శ్రీధర్‌బాబుతో దానం భేటీ
- రాజీనామా తప్పనిసరైతే.. ప్రత్యామ్నాయంపై చర్చ

పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై సమాధానం ఇచ్చేందుకు తమకు మరింత గడువు ఇవ్వాలని శాసన సభాపతి ప్రసాద్‌కుమార్‌ను ఎమ్మెల్యేలు దానం నాగేందర్(ఖైరతాబాద్), కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్ పూర్) కోరుతున్నారు. ఇప్పటికే సభాపతిని కలిసి గడువు అడిగినట్లు కడియం శనివారం మీడియాకు తెలిపారు. నేడు(ఆదివారం) సభాపతిని కలిసి మరింత గడువు కోరే అవకాశముందని దానం అనుచరులు తెలిపారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసేందుకు రెండు రోజుల క్రితం దిల్లీ వెళ్లిన దానం శనివారం హైదరాబాద్ రాగానే మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయ్యారు. ఫిరాయింపుల చట్టం కింద చర్యలకు అవకాశం ఇవ్వకుండా... ముందుగానే ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని పెద్దయెత్తున ప్రచారం సాగుతోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఫాంపై దానం పోటీ చేసినందున పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని, రాజీనామా చేస్తేనే వేటు తప్పుతుందని నేతలు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే శ్రీధర్‌బాబును కలిసి

వివరాలు 2లో..

## సీఎం భూ కుంభకోణానికి తెరతీశారు



### భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ ఆరోపణ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామిక భూములను లాక్కొని బడాబాబులకు కట్టబెట్టేందుకు భారీ భూ కుంభకోణానికి తెరతీస్తున్నారని భాజపా

వివరాలు 2లో..

## జీ-20 కూటమి ఉనికి ప్రమాదంలో ఉంది

### మేక్రాన్ సంచలన వ్యాఖ్యలు




- జోహన్నస్‌బర్గ్ వేదికగా జీ-20 సదస్సు
- కలిసికట్టుగా పోరాడటంలో కూటమి ఇబ్బంది పడుతోందన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు
- సమష్టిగా కృషి చేయకుంటే జీ-20 ప్రమాదంలో పడుతుందని హెచ్చరిక

జీ-20 సదస్సులో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సంక్షోభాలను పరిష్కరించడంలో

వివరాలు 2లో..

## అందెశ్రీ కోహినూర్ వజ్రం



- పెన్నులపై మన్ను కప్పితే గన్నులై మొలకెత్తుతాయ్
- ఆ మాటల్ని నిజం చేసిన కవి అందెశ్రీ
- గత పాలకుల నిర్ణయాల వల్ల జయ జయహే తెలంగాణ గీతం మూగబోయింది: సీఎం రేవంత్‌రెడ్డి
- అందెశ్రీ సంతాప సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నాటి నిజాం నవాబుల నుంచి ఇటీవలి తెలంగాణ మలిదశ ఉద్యమం వరకు కవులు, కళాకారులు ముఖ్యమైన భూమిక పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాచరికం, ఆధిపత్యం హద్దు దాటితే.. ఈ నేలను చెరబట్టాలని ప్రయత్నిస్తే.. కవులు, కళాకారులంతా ఏకమై పోరాటాలు చేసి, తరిమేసిన చరిత్ర తెలంగాణ సొంతమని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రముఖ కవి అందెశ్రీ సంతాప సభ జరిగింది.

వివరాలు 2లో..

## తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు

- జాబితాను అధికారికంగా ప్రకటించిన కేసీ వేణుగోపాల్
- సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం
- 33 జిల్లాలు, 3 కార్పొరేషన్లకు కొత్త అధ్యక్షుల ఎంపిక
- హైదరాబాద్‌కు ముగ్గురు డీసీసీ అధ్యక్షుల నియామకం



తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత నియామకాల ప్రక్రియను అధిష్ఠానం పూర్తి చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. మొత్తం 33 జిల్లాలతో పాటు, 3 నగర కార్పొరేషన్లకు కూడా కొత్త అధ్యక్షులను నియమించారు. పార్టీ పరంగా

వివరాలు 2లో..

## రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు



- రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ఆరోపణ
- విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు కాదని, 9,298 ఎకరాలు అన్న హరీశ్ రావు
- పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా వినియోగిస్తారని ప్రశ్న

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల కోట్ల విలువైన 9,298 ఎకరాల భూమిని రూ.4,500 కోట్లకు విక్రయించాలని చూస్తున్నారని, దీని ద్వారా రూ.4 లక్షల 95 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని బీఆర్ఎస్

వివరాలు 2లో..

## రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా వీడ్కోలు



భారతీయ కళామహోత్సవాలను ప్రారంభించేందుకు శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం ఏపీలోని పుట్టపర్తికి పయనమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రపతికి జ్ఞాపికను అందజేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, కలెక్టర్ హరిచందన దాసరి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ పాల్గొన్నారు.

# అందెశ్రీ కోహినూర్ వజ్రం

సీఎం రేవంత్ అందెశ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఉద్యమ సమయంలో ఎంతో మందిలో స్ఫూర్తిని రగిల్చిన 'జయ జయహే తెలంగాణ'కు తెలంగాణ రాష్ట్రం సాకారమైన తర్వాత అధికారిక హోదా లభిస్తుందని 4కోట్ల మంది ప్రజలు ఆకాంక్షించారని, అప్పటి పాలకుల నిర్ణయాలతో ఆ గీతం మూగబోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కవులు రాసే పెన్నులపై మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తి గడీలను కుప్పకూలుస్తాయనే మాటలను అందెశ్రీ నిజం చేశారని చెప్పారు."అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని శాశ్వతంగా అణచివేయాలని గత పాలకులు కుట్రపన్నారు. ఆ గీతం ప్రజల గుండెల్లో ప్రతిధ్వనించినంత కాలం.. గద్దరన్న, గోరటి వెంకన్న, అందెశ్రీ, జయరాజ్‌లే ఉద్యమాన్ని నడిపారనే చర్చ జరుగుతుందని అనుకున్నారు. అందుకే ఉద్యమ స్ఫూర్తి నింపిన కవిత్వాన్ని, గళాల్ని రాష్ట్రంలో వినిపించకుండా చేశారు. ఆనాడు నిజాం నవాబుల కాలంలో ఈ నేలపై ఆధిపత్యాన్ని చెలాయించే సందర్భంలో.. 'బండెనక బండి కట్టి.. ఏ బండిలో పోతావ్ రో.. నైజాం సర్కారోడా' అంటూ బండి యాదగిరి గళం విప్పితే.. నిజాం సర్కారు పీఠమే కదిలింది.

ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర నాయకులు ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు.. దానికి చరమగీతం పాడాల్సిందేనని గద్దరన్న, గూడ అంజన్న, అందెశ్రీ, గోరటి వెంకన్న మలిదశ తెలంగాణ ఉద్యమానికి పునాది వేశారు. ఎన్నడూ పాఠశాల ముఖమే చూడని అందెశ్రీ.. 'జయ జయహే తెలంగాణ..' అంటూ ముక్కోటి గొంతుకలను ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపితే.. రాష్ట్రం సాకారమైంది. అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమం జరగలేదు. ఎన్ని వజ్రాలున్నా.. కోహినూర్‌దే మొదటిస్థానం. రేపటి తెలంగాణ చరిత్రలో కవులు, కళాకారుల గురించి ప్రస్తావన వస్తే.. అందెశ్రీ గుర్తింపు ప్రత్యేకమైనది. ఆయన కీర్తిని శాశ్వతం చేయడంతోపాటు, కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది" అని సీఎం స్పష్టం చేశారు.

**కుటుంబ సభ్యుడిగా నా బాధ్యత**

"సర్వం త్యాగం చేసి ఐదు దశాబ్దాలు ప్రజల కోసం పనిచేసిన అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం.. కుటుంబ సభ్యుడిగా నా బాధ్యత. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గద్దర్, అందెశ్రీ కృషి చేశారు. అందుకే.. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, స్మృతివనం కట్టాలని, ఆయన రాసిన నిప్పుల వాగు గ్రంథం ప్రతి గ్రంథాలయంలో ఉండేలా చర్యలు తీసుకున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 9 మంది తెలంగాణ ఉద్యమకారులు, కవులు, గాయకులను సచివాలయం సాక్షిగా సన్మానించుకోవడంతో పాటు 300 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చాం. భారత్ ఫ్యూచర్ సిటీలో అద్భుతమైన ఇళ్లను నిర్మిస్తాం. ఆ బాధ్యతను మంత్రి దామోదర్ రాజనర్సింహ తీసుకోవాలి" అని కోరారు.

# జీ-20 కూటమి ఉనికి ప్రమాదంలో ఉంది

- మొదటి పేజి తరువాయి

ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కూటమి ఉనికి ప్రమాదంలో ఉందని ఆయన హెచ్చరించారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నస్‌బర్గ్ వేదికగా జీ-20 సదస్సు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మేక్రాన్ మాట్లాడుతూ, ప్రధాన సంక్షోభాలను పరిష్కరించేందుకు కలిసికట్టుగా పోరాడటంలో కూటమి ఇబ్బందులు పడుతోందని అన్నారు. ఉక్రెయిన్ ప్రజల సార్వభౌమత్వాన్ని గౌరవించకుండా అక్కడ శాంతి సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా జీ-20 సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరు కాకపోవడాన్ని ఆయన ప్రస్తావించారు. కొన్ని ప్రాధాన్యాలపై సమష్టిగా కృషి చేయకుంటే జీ-20 ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రపంచ నేతలు గుర్తించాలని సూచించారు. గతంలో కూడా మేక్రాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి ముందు, నాటో కూటమి బ్రెయిన్ డెడ్ అయిందంటూ వ్యాఖ్యానించారు.

# నత్తతో పోటీ పడుతున్న ఇందిరమ్మ ఇళ్లు

ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆశించిన మేర ముందుకు సాగడం లేదు. సొంత స్థలం ఉండి, గూడు లేని వారికి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం రూ. 5 లక్షలను నాలుగు విడతలుగా అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున గత జూన్, జులై నెలల్లో మొత్తం 4.50 లక్షల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసింది.వీటిలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3,38,681 మందికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన మంజూరు పత్రాలను అందజేసింది. అయితే ఇంటి నిర్మాణాలను 2,38,159 మంది లబ్ధిదారులు మాత్రమే ప్రారంభించారు. ఇంకా 1,00,522 మంది లబ్ధిదారులు ముగ్గులు కూడా పోయలేదు. బేస్‌మెంట్ లెవల్ వరకు 87,313 ఇళ్లు, గోడల వరకు 42,627, శ్లాబ్ వరకు పూర్తయినవి 44,297 ఇళ్లు ఉన్నాయి. ఈ ఐదేళ్ల వరకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇళ్లను నిర్మిస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మంజూరు పత్రాలు అందజేసిన తర్వాత 45 రోజుల్లో ఇళ్ల నిర్మాణలు చేపట్టాలని, లేదంటే ఇంటిని రద్దు చేస్తామని గతంలోనే సర్కార్ హెచ్చించింది. మంజూరు పత్రాలు అందజేసి నాలుగు నెలలు గడుస్తున్నా ముగ్గు పోసినా.. పునాది తీయలేదని పరిస్థితిలో లక్ష మంది వరకు ఉన్నారు. ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల వరకు ఉండాలని సర్కార్ షరతు పెట్టిన విషయం తెలిసిందే.వీరిలో కొందరు ఇంటి నిర్మాణం వైశాల్యం తక్కువగా ఉందని, మరి కొందరు చేతిలో డబ్బులు లేక ఇంటి నిర్మాణం పనులు మొదలు పెట్టడం లేదు. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఇంకా లక్ష మందికి పైగా ముందుకు రావడం లేదు. సంబంధిత అధికారులు మాత్రం 15 రోజుల్లోగా ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి, పునాది పనులు మొదలు పెట్టాలని.. లేదంటే రద్దు చేస్తామని నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో సామాన్యుడికి సొంతింటి ని ర్మాణం కల గానే మిగిలిపోతుందనే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొన్నది. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడానికి చాలమంది ముందుకు రాకపోవడానికి స్టీల్, సిమెంట్,



ఇటుక, కంకర, ఇసుక ధరలతో పాటు మేస్త్రీల ఖర్చులు కూడా ఆమాంతం పెరడంతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవడానికి ముందుకురావడం లేదని తెలుస్తోంది. స్టీల్, సిమెంట్, ఇసుక ధరలను ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ రేటుకు అందించేందుకు ప్రభు త్వం కృషి చేస్తుందన్న హామీ ఎక్కడా అమలు కావడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల్లో కొందరికి సాంకేతిక కారణాల వల్ల బిల్లులు ఆలస్యం అవుందని, అందుకే ప్రా రంభించిన ఇళ్లు కూడా తొందరగా పూర్తి కావడం లేదని చెబుతున్నారు. ప్రభుత్వం అందజేసిన సాయం చాలకపోవడం, సకాలంలో బిల్లులు అందక , బిల్లుల కోసం కొందరు లంచాలు ఇచ్చుకోలేక చాలా మంది లబ్ధిదాలు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందూ వెనుకా ఆలోచిస్తుంటే..నిబంధనలకు అనుగుణంగా లేవంటూ కేంద్ర ప్రభుత్వం మరికొన్నింటిని రద్దు చేస్తోంది. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రభుత్వం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా, 83,229 మంది ఫోన్ చేశారు. వీటిలో 43,976 మందికి పరిష్కారాలు సూచించినట్లు హౌసింగ్ కార్పోరేషన్ అధికారులు చెబుతు న్నారు.

వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు..

| | |
|---|---|
| మొత్తం లబ్ధిదారులు ఎంపిక | 4,50,000 |
| మంజూరుచేసిన ఇళ్లు | 3,38,681 |
| నిర్మాణాలు ప్రారంభమైనవి | 2,38,159 |
| బెస్‌మెంట్ లెవల్ వరకు వచ్చినవి | 87,313 |
| గోడల వరకు పూర్తయినవి | 42,627 |
| శ్లాబ్ వరకు పూర్తయినవి | 44,297 |
| ఇప్పటివరకు చెల్లించిన డబ్బులు-రూ కోట్లలో | |
| విడుదల చేసిన డబ్బులు | రూ. 3053.99 కోట్లు |
| బేస్‌మెంట్ వరకు | రూ. 1643.87 |
| రూఫ్‌లెవల్ వరకు | రూ. 759.53 |
| శ్లాబ్ వరకు | రూ. 650.59 |

# కారు నడిపేదెట్లా...




తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పట్టు నిలుపుకోవడం ఒక సవాల్ గా మారనుంది. గతంలో మాదిరి అంత సులువు కాదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి వ్యూహాలకు ధీటుగా వెళ్లాలంటే కేటీఆర్ నాయకత్వం సరిపోదన్నది పార్టీలో వినిపిస్తున్న టాక్. కేసీఆర్ ఇప్పటికీ ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన వస్తారని కూడా ఆశించడం లేదు. అనారోగ్య కారణాలతో పాటు కేసీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా దూరంగా ఉండే అవకాశాలే ఉన్నాయి. అయితే లోకల్ ఎన్నికలను కూడా బావాబామ్మర్దులే ఎదుర్కొనాల్సి ఉంటుంది. పార్టీ క్యాడర్ తో పాటు అభ్యర్థుల ఎంపిక కూడా వీరే దగ్గరుండి చూసుకుంటారు. కానీ బీఆర్ఎస్ నేతల్లో మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల తర్వాత కొంత నిరాశ ఏర్పడింది. కేసీఆర్ నాయకత్వం నాడు రెండు సార్లు అధికారంలోకి తెస్తే.. కేటీఆర్ నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికలు, ఉప ఎన్నికల్లో ఓటమి చవి చూడాల్సి వచ్చిందన్న భావన కలుగుతుంది. గెలుపు పై ధీమా పెద్దగా లభించడం లేదు. హరీశ్ రావు, కేటీఆర్ లు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు కూడా పెద్దగా జనంలోకి వెళ్లడం లేదు. అంతే కాకుండా క్షేత్రస్థాయిలో క్యాడర్ ను కూడా సిద్ధం చేయడంలో వీరిద్దరు విఫలమవుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కేసీఆర్ నామమాత్రంగానే మారిపోవడంతో పార్టీకి భవిష్యత్ ఉంటుందా? లేదా? అన్న భయం కూడా కార్యకర్తల్లో నెలకొని ఉంది.మరొకవైపు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత హరీశ్ రావును టార్గెట్ చేస్తుండటం కూడా రాజకీయంగా ఇబ్బందికరంగా మారనుంది. కవిత జిల్లాల పర్యటనలతో పాటు సూటిగా ప్రశ్నలు సంధిస్తున్నారు. బీఆర్ఎస్ లో నాయకత్వంపై
ఆమె ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు అధికార పార్టీ విమర్శలకు సమాధానం చెప్పేకంటే కవిత వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాల్సిన దుస్థితిని బీఆర్ఎస్ నాయకత్వం ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కారు పార్టీకి అంత సులువు కాదని అంటున్నారు. స్థానిక నాయకత్వం కొంత యాక్టివ్ గా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి వ్యూహాల ముందు కేటీఆర్, హరీశ్ రావులు తేలిపోతారేమోనన్న బెంగ పట్టుకుంది.

## ఢిల్లీ పేలుడుకు డబ్బులు సమకూర్చిన డాక్టర్లు
# సంచలన విషయాలు వెలుగులోకి

-మొదటిపేజీ తరువాయి

డాక్టర్ షహీన్ సాహిద్ రూ.5 లక్షలు సమకూర్చినట్లు చెబుతున్నారు. పోగు చేసిన మొత్తం సొమ్మును పేలుడు సామగ్రిని సమకూర్చేందుకు డాక్టర్ ఉమర్ కు వీరు అందజేశారని దర్యాప్తు అధికారుల సమాచారం. అమ్మోనియం నైట్రేట్, యూరియా, ఇతర కీలక సామగ్రిని డాక్టర్ ముజమ్మిల్ సేకరించాడు. రూ.3 లక్షలతో ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను కొనుగోలు చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాదా లోని రెండు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఆ ఫెర్టి లైజర్ ను పేలుడు పదార్థాలుగా డాక్టర్ ఉమర్ మహమ్మద్ మార్చాడు. పేలుడుకు అవసరమైన రసాయనాలు, రిమోట్లు, అవసరమైన పరికరాలను సమకూర్చే బాధ్యత డాక్టర్ ఉమర్ తీసుకున్నాడు. మరో వైపు, అల్-ఫయిదా యూనివర్శిటీ వ్యవహారం పై విస్తృతంగా జరిపిన ఇన్వెస్టిగేషన్‌లో ల్యాబ్ నుంచి స్టూడెంట్ ప్రాజెక్టుల పేరుతో పలు కెమికల్స్, గ్లాస్‌వేర్ చోరీ అయినట్టు తెలుస్తోంది. అమ్మోనియం నైట్రేట్, టెస్టింగ్ కిట్లు మాయమైనట్టు గుర్తించారు. నిందితులు చిన్న చిన్న మొత్తాల్లో వీటిని బ్యాగులు, వాహనాల్లో యూనివర్శిటీ నుంచి తరలించినట్టు గుర్తించారు.

# రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని రూ.4,500 కోట్లకే విక్రయించాలని చూస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. విక్రయానికి పెట్టిన భూమి 4,740 ఎకరాలు మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని, కానీ వాస్తవానికి ఆ భూమి 9,298 ఎకరాలుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమని మంత్రికి సవాల్ విసిరారు.పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఆజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు అధికంగా వసూలు చేయాలని చట్టం చేశామని తెలిపారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతానికే భూములను అప్పగించాలని చూస్తోందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రూ.5 లక్షల కోట్లు రావాల్సిన భూములకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఎలా వస్తాయని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల బడ్జెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకోవడం సరికాదని అన్నారు. మంత్రి మండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారని నిలదీశారు.ఈ భూములను వేలం వేస్తే రూ.5 లక్షల కోట్లు వస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తారని నిలదీశారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు పంపించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ ఇండస్ట్రీలను కూడా పంపిస్తోందని ఆరోపించారు. పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు.

# మరింత గడువు ఇవ్వండి

- మొదటి పేజి తరువాయి

ఆయన చర్చించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దానం నాగేందర్ రాజీనామా తప్పకపోవచ్చని, కానీ ఎప్పుడు చేస్తారనేది చెప్పలేమంటూ సీనియర్ నేతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికలు వస్తున్నందున వాటి తర్వాతే దానం రాజీనామా ఉంటుందనే ప్రచారం సాగుతోంది. ఎమ్మెల్యే పదవికి రాజీనామా తప్పనిసరైతే తదుపరి చర్యలు, ప్రత్యామ్నాయం ఏమిటనే అంశాలపైనా దానం దృష్టి సారించినట్లు సమాచారం. ఎమ్మెల్యే పదవికి దానం రాజీనామా చేస్తే ఉప ఎన్నికలో పోటీ చేయించకుండా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలోనూ కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. అధిష్ఠానం తీసుకునే అంతిమ నిర్ణయం ప్రకారమే చర్యలుంటాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**కడియం శ్రీహరి ధీమా...**

తాను పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదని కడియం శ్రీహరి చెబుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజలకిచ్చిన హామీల అమలుకు అవసరమైన నిధుల మంజూరు కోసమే ప్రభుత్వంతో కలసి పనిచేసినట్లు ఆయన స్పష్టంచేశారు. అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వంతో కలిసుంటే తప్పెలా అవుతుందని ఆయన వాదిస్తున్నారు. సభాపతి తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, తాను రాజీనామా ఎందుకు చేయాలని సైతం ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నగరాన్ని మూడు జిల్లాలుగా పరిగణించి, ముగ్గురు డీసీసీ అధ్యక్షులను నియమించడం జరిగింది.

కొత్తగా నియమితులైన వారిలో అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడుగా డాక్టర్ నరేశ్ జాదవ్, ఆసిఫాబాద్‌కు ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెంకు తోట దేవీ ప్రసన్న, భువనగిరికి బీర్ల ఇల్లయ్య, గద్వాల్‌కు ఎమ్.రాజీవ్ రెడ్డి, హన్మకొండకు ఎంగల వెంకట రామ్ రెడ్డి, హైదరాబాద్‌కు సయ్యద్ ఖలీద్ సైఫుల్లా, జగిత్యాలకు గజేంగి నందయ్య, జనగాంకు లఖావత్ దన్వంతి, జయశంకర్ భూపాలపల్లెకు భట్టు కరుణాకర్, కామారెడ్డికి మల్లిఖార్జున్ ఆలె, కరీంనగర్‌కు మాదేపల్లి సత్యం, కరీంనగర్ కార్పొరేషన్‌కు వి.అంజన్ కుమార్, ఖైరతాబాద్‌కు మొత రోహిత్ ముదిరాజ్, ఖమ్మంకు నూతి సత్యనారాయణ, ఖమ్మం కార్పొరేషన్‌కు దీపక్ చౌదరి, మహబూబాబాద్‌కు భూక్యా ఉమ, మహబూబ్‌నగర్‌కు ఎ.సంజీవ్ ముదిరాజ్, మంచిర్యాల్‌కు పిన్నింటి రఘునాద్ రెడ్డి, మెదక్‌కు శివనగరి ఆంజనేయులు గౌడ్, మేడ్చల్ మల్కజ్ గిరికి తోటకూర వజ్రేష్ యాదవ్, ములుగుకు పైడాకుల అశోక్, నాగర్ కర్నూల్‌కు చిక్కుడు వంశీ కృష్ణ, నల్గొండకు పున్న కైలాశ్ నేత, నారాయణ్‌పేట్‌కు కొల్లుకుదురు ప్రశాంత్ కుమార్ రెడ్డి, నిర్మల్‌కు వేద్మ బొజ్జు, నిజామాబాద్‌కు కాట్పల్లి నాగేశ్‌రెడ్డి, నిజామాబాద్ కార్పొరేషన్‌కు బొబ్బిలి రామక, పెద్దపల్లి జిల్లాకు ఎమ్.ఎస్.రాజ్ ఠాకూర్, రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షులుగా నియమితులయ్యారు.

# సీఎం భూ కుంభకోణానికి తెరతీశారు

- మొదటి పేజి తరువాయి

ఎంపీ కె.లక్ష్మణ్ ఆరోపించారు. ఆయన శనివారం ఢిల్లీలోని తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. దాదాపు 10 వేల ఎకరాల పారిశ్రామిక భూములను సీఎం లాక్కుంటున్నారని, ఢిల్లీకి కప్పం కట్టేందుకే ఆయన ఈ కుంభకోణానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. 'భారత రాష్ట్ర సమితి హయాంలో కేసీఆర్ కూడా ఇందిరాపార్కు, ఎన్టీఆర్ స్టేడియం భూములను లాక్కొనేందుకు ప్రయత్నిస్తే భాజపా అడ్డుకొంది. ఇప్పుడు కూడా రేవంత్‌రెడ్డి కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుతాం' అని లక్ష్మణ్ పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందుకు అధిష్ఠానం రాష్ట్రంలోని ఓ ఎంపీకి నోటీసు ఇచ్చిన విషయం తన దృష్టికి రాలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్

- కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- కోర్టు మొట్టికాయ వల్లే ఎన్నికలు
- పంచాయతీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- పంచాయతీల బలోపేతానికి బీజేపీకే పట్టం కట్టండి
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**సి కె న్యూస్ ప్రతినిధి:** గ్రామ పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకుండా వాటిని నిర్వీర్యం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని కుంటుబడేలా చేసిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ యొక్క ఈ వైఖరిపై ప్రజలు రాబోయే పంచాయతీ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.
శనివారం నాడు కొణిజర్ల మండల కేంద్రంలో బీజేపీ వైరా అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు అధ్యక్షతన, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నరేష్ స్వగృహంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంతకాలం గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఎన్నికలు లేకపోవడం వల్ల గ్రామ పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన కోట్లాది రూపాయల నిధులు మురిగిపోయాయని, తద్వారా గ్రామాలలో పరిపాలన పూర్తిగా కుంటుపడిందని ఆయన దుయ్యబట్టారు. ఈరోజు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ముందుకు రావడం కేవలం కోర్టు మొట్టికాయ వేయడంతోనే తప్ప, గ్రామాల అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి పంచాయతీ ఎన్నికల్లో చెంపపెట్టుగా వ్యతిరేక తీర్పు ఇవ్వాలని కోటేశ్వరరావు కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన దగ్గర నుంచి, మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామ పంచాయతీలే దేశానికి పట్టుకొమ్మలనే విషయాన్ని నమ్మి, వాటిని పటిష్టం చేసేందుకు నిధులను పెద్ద ఎత్తున మంజూరు చేస్తోందని, ఆ నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఎకౌంట్లలో జమ అవుతున్నాయని ఆయన వివరించారు. కాబట్టి ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించి, కేంద్రం నిధులను సక్రమంగా వినియోగించుకుని, గ్రామాల అభివృద్ధిని వేగవంతం చేసేందుకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గ్రామ పంచాయతీలలో గెలవబోతున్నారని, ఆ దిశగా బీజేపీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సైదేశ్వర రావు, సీనియర్ నాయకులు సుబ్బారావు, రమేష్ , కార్తీక్, రామారావు , మండలాల అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ , కవిడ మురళి , మేకల మల్లేష్ , బొల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డిపో ఎదుట రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు

- అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు
- సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు
- అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి
- ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన
- భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి




**సి కె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం:** ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమి ని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్ కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో , కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజనల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్ ఆర్ కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.

## గెజిట్ చేసిన లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలి

- మోడీ ప్రభుత్వ నిరంకుశ చర్యలను భారత కార్మిక వర్గమంతా తిప్పి కొట్టాలి.
- టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లల వెంకటేశ్వర్లు .




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్),నవంబర్ 22,** ట్రేడ్ యూనియన్ సెంటర్ఆఫ్ ఇండియా టియుసిఐ ఆధ్వర్యంలో శనివారం ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్లో, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ గెజిట్ పత్రాలను, దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి
షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలుల్లోకి తెస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. మన సార్వత్రిక సమ్మెలను నిరసన ఆందోళనలను ఖాతరు చేయలేదు. కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా పచ్చి అబద్ధం. వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మిక వర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చొప్పించారు. అందులో మచ్చుకు ఒక ఉదాహరణ అందరి దృష్టికి తెస్తున్నాం. ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారు. అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు. ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారు. ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు చాలానే అందిస్తున్నారు.
వారానికి 48 గంటల పని పేరుతో, 8 గంటల పని నుండి 10- 12 గంటల పని నుండి, అదనంగా చేస్తే ఓటిగా పరిగణించాలని అంటున్నారు. ఇది పచ్చి మోసం, అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం నిరంకుశంగా గెజిట్ చేసిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భారత కార్మిక వర్గమంతా ఐక్యంగా మోడీ ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఇల్లందు ఏరియా నాయకులు, బోళ్ల సీతారాములు బొల్లి రవి కే వీరన్న పిల్లి మల్లేష్, వార శ్యామ్ భాజ్యా శీను, మోటం సంపత్, కార్మికులు పాల్గొన్నారు.

## గిరిజన జనాభా దామాషా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

- తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదు తెల్చబడ్డారు
- జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవను తీసుకువచ్చి ఏజెన్సీ ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలి
- పారిశ్రామిక ప్రాంతమైన గిరిజన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి
- సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను భద్రాద్రి జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలి:ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,చైర్మన్.జి.ఎల్.ఎస్.జేపీసీ



**సి కె న్యూస్ ప్రతినిధి:** భద్రాద్రి జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో భట్టు జుంకీలాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గిరిజన లంబాడి సంఘాల జాక్ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, చైర్మన్ జి.ఎల్.ఎస్.జేపీసీ మాట్లాడుతూభద్రాద్రి జిల్లాలో 80 శాతం గిరిజన జనాభా ఉంటె జీవో 33 ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు 80 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మన దేశంలో రాజ్యాంగం అమలు కాకముందు నుండి లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నారనీ,స్వాతంత్ర్యం అనంతరం కూడా షెడ్యూల్ తెగలుగానే గుర్తించబడి ఉన్నారు.తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో చేర్చబడలేదని చేర్చబడ్డారని గుర్తు చేశారు.
ఏజెన్సీ గిరిజనులకు ప్రాణవాయువైన జీవో నెంబర్.3 స్థానంలో కొత్త జీవను తీసుకువచ్చి ఏజెన్సీలో 100% ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీ చేయాలనీ పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం కావడం వల్ల స్థానిక ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని గిరిజన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు.గోదావరి పరివాహక ప్రాంతమైన భద్రాద్రి జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు అందించకపోవడం దారుణమని తెలుపుతూ సీతారామ ప్రాజెక్ట్ నీళ్లను భద్రాద్రి జిల్లాలోని ప్రతి ఎకరాకు అందించాలనీ కోరారు.
అనంతరం పూర్తిస్థాయి జాక్ కమిటీని ప్రకటించడం జరిగింది.
గౌరవ అధ్యక్షులు
బోడా లాలు నాయక్,
సెక్రటరీ జనరల్ న్యాయవాది బానోత్ రమేష్ నాయక్,
వైస్ చైర్మన్ లు లావుడియా ప్రసాద్ నాయక్,గూగులోత్ రాజేష్,, లాకావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు శ్రీనివాస్ నాయక్, భూక్య వెంకటేశ్వర్లు,
ప్రధాన కార్యదర్శులు హలవత్ రామారావు,గుగులోత్ దేవీలాల్,మూడ్ బాలాజీ,నాయక్, ధరావత్ సురేష్ నాయక్,బర్మావత్ హరి నాయక్ ,లావూరి శ్రీనివాస్ నాయక్, మాళోత్ శివ నాయక్, బానోత్ దుర్గా ప్రసాద్ నాయక్ ,నూనావత్ రాంబాబు నాయక్, పాడియా నాగేశ్వరరావు
అధికార ప్రతినిధులు
బట్టు జుంకీలాల్ నాయక్, వాంకుడోత్ తహతీ రామ్ నాయక్, రవి రాథోడ్,
కోశాధికారి: మంగీలాల్ నాయక్ భూక్య ,
సంయుక్త కోశాధికారి:
తేజావత్ రవి నాయక్
లీగల్ అడ్వైజర్లు
ధరావత్ రాధాకృష్ణ, లావుడియా రమేష్ నాయక్
సంయుక్త కార్యదర్శులు
భూక్య శీను, గూగులోత్ మోహన్ నాయక్, బానోత్ శ్రీనివాస్,బానోత్ సేవ్య, బానోత్ కిషన్, మలోత్ బాలు, వాంకుడోత్ రమేష్ బాబు, లావుడియా వెంకటేశ్,
ఆర్గనైజింగ్ సెక్రటరీ
ఇస్లావత్ వీరన్న , జర్పుల లచ్చు నాయక్,బాదావత్ శ్రీనివాస్, లావుడియా పూర్ణ నాయక్, బానోత్ సక్రూ బానోత్ రాజ కుమార్, జాటోత్ రాంసింగ్, అజ్మీర సురేష్, భూక్యా లాలూ
ప్రచార కార్యదర్శులు
బానోత్ పూర్ణ నాయక్, ధరవాత్ నాగరాజు, బానోత్ నాగరాజు,బానోత్ నరేష్.
ఈ సి మెంబర్ లు గా ఇస్లావత్ రంగా, గుగులోతు నీవర్ణ, ధనరాజ్ తదితర జాక్ నాయకులు జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్నారు.జాక్ నియమ నిబంధనలకు లోబడి జాతి ఔన్నత్యం కోసం పాటు పడతామని చెప్పారు.

## నాగులవంచ లో ఉపాధి హామీ గ్రామ సభ....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల కేంద్రంలోని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం లో శనివారం నాడు అబ్జర్వర్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఉపాధి హామీ పై గ్రామ సభ నిర్వహించడం జరిగింది... ఈ గ్రామ సభలో 2024-25 ఆర్థిక సంవత్సరం లో గ్రామంలో ఉపాది హామీ పథకం క్రింద చేపట్టిన పనులు,చెల్లించిన వేతనాలు గురించి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ %ఖ% పద్మ వివరించడం జరిగింది మరియు గ్రామపంచాయతీ ఆదాయ వ్యయములు వెల్లడించనైనది... ఈ గ్రామ సభలో యంపిడిఓ చుంచు శ్రీనివాసరావు,జిల్లా రిసోర్స్ పర్సన్,పంచాయితీ కార్యదర్శి బుద్దే చిరంజీవి,టెక్నికల్ అసిస్టెంట్ రాజు,గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వర్లు,కంభం వీరభద్రమ్,ఆలస్యం బసవయ్య, ఎల్లంపల్లి సతీష్,బైరబోయిన హనుమంతరావు,అంగన్వాడీ టీచర్ మిట్టపల్లి చంద్రకళ,ఆశా వర్కర్లు చిన్న కవిత,పెద్ద కవిత, నాగేంద్ర,సరస్వతి,ఉమ,ఐకెపి విఓఏ లు,ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## ఉనికిచెర్లలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎం ఎల్ ఎ కడియం శ్రీహరి ఎంపి కడియం కావ్య

**సి కె న్యూస్ నవంబర్ 21** శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్, ఉనికి చర్ల గ్రామంలోని 64 డివిజన్లో శనివారం ఔటర్ రింగ్ రోడ్ నుండి ఉనికి చర్ల వరకు బీటి రోడ్డు పనులకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ కడియం కావ్య కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజు పై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉనికిచర్లలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం ఏర్పాటు చేయడం జరిగిందని ఉనీకిచెర్లలో ఇదివరకే ప్రపోజల్లో ఉన్న 20 ఎకరాలలో స్థలంలో అంతర్జాతీయ స్థాయి స్టేడియం రాబోతుందని ధర్మసాగర్ మండలంలో దేవనూరు ఇనుపరాతి గట్లలో టూరిస్టులకు అన్ని సదుపాయాలు ఉండేట్లుగా సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఫోటో సెండ్ చెయ్ ఈ అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించాలని అన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాడని నిధులు కూడా కాదనకుండా ఇస్తున్నాడని వాటిని సరైన విధానంలో ఉపయోగించుకోవాలి అని అన్నారు.వరంగల్ పట్నానికి అండర్ డ్రైనేజీ సమస్య కూడా తీరుతుందని ఎంపీ కడియం కావ్య అన్నారు. వరంగల్ అభివృద్ధికి కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి కమిషనర్ ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. మన స్థానిక కార్పొరేటర్ 64వ డివిజన్ ఆవాల రాధిక రెడ్డి పార్టీలకు అతీతంగా



పనిచేస్తున్నారని ఆమెకు కూడా ధన్యవాదములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాపై ఉన్న పట్టా భూమి కబ్జాకు గురైంది అధికారులు స్పందించి ఇప్పించగలరు.

- తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బాధితులు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 2 2. యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని అరూరు గ్రామంలో చిట్టేడి సుమలతకు సంబంధించిన సర్వేనెంబర్ 708 బై ఆవన్ ప్రభుత్వ భూమి అసైన్మెంట్ గల భూమి నా పేరు మీద పట్టాగలిగి ఉన్నాను కానీ గత కొద్ది సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకుడు చిట్టేడి సి.ఎన్.రెడ్డి మా భూమి మీదికి రాకుండా కబ్జా చేసి బెదిరిస్తున్నారని దయచేసి ఉన్నతాధికారులు స్పందించి సర్వే చేసి మా భూమిని మాకు ఇప్పించాలని చిట్టేడి సుమలత ప్రతాపరెడ్డి బోగారం మంజుల కిష్టయ్య అన్నారు శనివారం తహసిల్దార్ దశరథకుకు వినతి పత్రం అందజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 22. యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల లింగయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. మృతుడిది నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన వ్యవస్థాపకులు కందిమల్ల గోపాల్ రెడ్డి స్పందించిన ఆయన మృతుడి కుటుంబానికి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన సభ్యుల ద్వారా పంపించారు. ఈ మేరకు శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కందిమల్ల యువసేన నాయకులు,కార్యకర్తలు మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి పెరమండ్ల నవీన్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చల్ల సత్య ప్రకాష్ యాదవ్,మాజీ గ్రామ వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల పర్వతాలు, యువజన కాంగ్రెస్ నాయకులు నోముల విష్ణు, ముత్యాల శివ కుమార్, నోముల స్వామి, నోముల యాదగిరి, ముత్యాల సాయిలు, పబ్బు ఉషన్, చిప్పలపల్లి ముత్తయ్య, నోముల ప్రతాప్, నోముల మురళి, చిప్పలపల్లి కిష్టయ్య, పుట్నాల భద్రయ్య, లింగయ్య కుటుంబ సభ్యులు ముత్యాల పర్వతాలు ముత్యాల మినయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24,25 న మహారాష్ట్రలో జరగే గోర్ మళావ్ విజయవంతం చేయండి

- లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్



సికె న్యూస్ ప్రతినిధి:మహారాష్ట్రలోని యవత్మల్ జిల్లాలో ఈ నేల 24/25 న గోర్ సిక్వాడి ఆద్వర్యంలో జరగబోయే గోర్ మళావ్ కార్యక్రమాన్ని సంఘాలకు, ప్రాంతాలకు, రాష్ట్రాలకు అతీతంగా, భారత దేశ వ్యాప్తంగా వివిద రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు వెలాదిగా తరలి జాతి ఐక్యత చాటి జయప్రధం చేయాలని "ప్రభుత్వ నోడల్ అధికారి, లంబాడిల ఐక్యవేదిక రాష్ట్ర అద్యక్షులు డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్ పిలుపునిచ్చరు. ఈ కార్యక్రమంలో టి టి ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు వీరు నాయక్, మాలోత్ శివ నాయక్, గంగావత్ శ్రీనీవాస్ నాయక్, శాంతకుమారి, రమాదేవి , లలిత బాయ్,రాజమని బాయ్,సోనియా, నాగేశ్వరావు, డా.బాలు నాయక్, డా.గోపాల్,సర్దార్,ప్రసాద్,బాష్కర్,బుచ్చ నాయక్ మరియు వివిద ఉద్యోగ, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గోన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులం నిర్మాణం .....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు
- కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ
- మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట కార్యాచరణ
- వైరాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి, 33/11 కెవి సబ్ స్టేషన్ల, రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం




సికె న్యూస్ ప్రతినిధి వైరా, నవంబర్ -23: అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలను నిర్మిస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టీజీ ఎన్పీడీసీఎల్ ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ లతో కలిసి వైరాలో సుమారు 20 ఎకరాల స్థలంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణ పనులకు, వైరా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో 18 కోట్ల 46 లక్షలతో చేపట్టిన ఏడు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు, 58 కోట్ల 50 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గేమ్ చేంజర్ గా యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం నిలుస్తుందని అన్నారు. ప్రపంచ స్థాయి పోటీని ధీటుగా ఎదుర్కొనేలా మన విద్యార్థులను తయారు చేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా గురుకులాలు నిర్మిస్తున్నామని అన్నారు.

ప్రతి యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాల ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సకల సదుపాయాలతో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉండేలా, విద్యా బోధన చేసే స్టాఫ్, ఇతర సిబ్బంది క్వార్టర్స్ సైతం అక్కడే నిర్మిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో ప్రోత్సాహం అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు.

యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణానికి సంబంధించి 30 కోట్ల నిధులను కలెక్టర్ ఖాతాకు ఇప్పటికే విడుదల చేసామని, పనుల వేగం ఆధారంగా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షించుకొని బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

గత 10 సంవత్సరాల కాలంలో అనేక ధరలు పెరిగిన డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను పెంచలేదని, పిల్లలు పోషకాహార లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని, దీనిని గమనించిన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచడం జరిగిందని అన్నారు.

గురుకులాల్లో పిల్లలకు మంచి ఆహారం పెట్టాలని లక్ష్యంతో నిష్ణాతులైన వైద్యులచే కామన్ డైట్ మెనూ తయారు చేసి పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. గురుకులాలను జిల్లా ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ చిన్న, చిన్న సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు.

ప్రపంచానికి దశ, దిశ నిర్దేశించి స్థాయికి మన విద్యార్థులు ఎదిగేందుకు అవసరమైన ఏర్పాట్లను యంగ్ ఇండియా గురుకులాల్లో కల్పిస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళలు కట్టుకునే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకం క్రింద వడ్డీ లేని రుణాలు అందించామని, గత టిఆర్ఎస్ హాయంలో వడ్డీ లేని రుణాలు పథకం నిర్వీర్యం చేసిందని తెలిపారు. 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ రుణాలు మహిళలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకొని, ఇప్పటివరకు 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.

పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు తమ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. 53 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

వైరా నియోజకవర్గ పరిధిలో 52 వేల 19 కుటుంబాలు ఉచిత విద్యుత్ లబ్ది పొందాయని, ప్రజల తరపున 36 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలు ఎక్కడికైనా ప్రయాణం చేసేలా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు.

వైరా లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. వైరా రిజర్వాయర్ కాలువల లైనింగ్ పనులు జరుగుతున్నాయని, ఏ.టి.సి. ను సైతం మంజూరు చేసామని త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గిరిజన రైతుల కోసం ఇందిరా గిరి జల వికాసం క్రింద 5 వేల బోర్లను వేయడం జరిగిందని అన్నారు.

టీజీ ఎన్పీడీసీఎల్ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ శాఖ పరిధిలో గణనీయంగా విద్యుత్ డిమాండ్ పెరిగినా ఎటువంటి కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఏడు 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు 18 కోట్ల 46 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో కూడా ఎటువంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం భవనం, రోడ్డు అభివృద్ధి పనులు, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణా లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇది ఉపయోగ పడుతుందని అన్నారు.

యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలలో ఎటువంటి రాజీ లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనులు పర్యవేక్షించాలని అన్నారు. గురుకులం నిర్మాణ పనులకు అనుసంధానంగా అవసరమైన త్రాగునీటి, విద్యుత్ సరఫరా, ఇతర ఇన్ ఫ్రా పనులు చేపట్టామని అన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ప్రారంభించిందని, 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు చీర అందుతుందని కలెక్టర్ తెలిపారు.

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. సీతారామ కాలువల నుంచి వైరా ప్రాజెక్టుకు నీరు తరలించేందుకు రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించామని, వైరా ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల మరమ్మత్తు కోసం నిధులు మంజూరు చేశారని, 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మిస్తున్నామని అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి,1456 స్వయం సహాయక సంఘ సభ్యులకు 153 కోట్ల 60 లక్షల బ్యాంకు లింకేజ్ రుణాలు చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, డిసి హెచ్ఎస్ డా. రాజశేఖర్, డిఇఓ చైతన్య జైని, డిఐఇఓ రవిబాబు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, ఏపీఎంలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి.....



- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ
- బోనకల్ లో ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

సికె న్యూస్ ప్రతినిధి బోనకల్, నవంబర్ - 23: మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి బోనకల్ లో కోటి 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిర మహిళా డెయిరీ ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులకు భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రత్యేకంగా ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా ఇంటికి అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డిఓ సన్యాసయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యం ప్రకారం చేప పిల్లలు విడుదల పూర్తి చేయాలి.....

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మధిర నియోజకవర్గ పరిధిలోని నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లల విడుదల
- మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన డిప్యూటీ సీఎం

సికె న్యూస్ ప్రతినిధి మధిర : నిర్దేశిత లక్ష్యం ప్రకారం నీటి వనరులలో చేప పిల్లలను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మధిర పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసారు.



ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న నీటి వనరులలో 77 లక్షల చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి మత్స్యకారులకు లబ్ధి చేకూర్చాలని అన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిపుష్టికి ఈ కార్యక్రమం చేపపట్టామన్నారు.

చేపల పంపిణీ కార్యక్రమాన్ని మత్స్య శాఖ అధికారులతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవో, జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పర్యవేక్షించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దశ దిశ కర్మ కార్యక్రమంలో పాల్గొన్న

- మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మంచికి మానవత్వానికి మారు పేరుగా నిలిచి మనందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసి మీరు మా నుండి భౌతికంగా దూరమైన చింతకాని గ్రామానికి చెందిన బండి పూర్ణచంద్రరావు... గారి సతీమణి. బండి రంగమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వారు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్...

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు లెనిన్....ఇట్ట శ్రీనివాసరావు. టిడిపి మండల అధ్యక్షులు తేలుకుంట శ్రీను.. మల్లెల వెంకటేశ్వర్లు కూచిపూడి సతీష్ మల్లెల సత్యనారాయణ. తోటకూరి నాగేశ్వరరావు, మురుగుల రాము, బండారుపల్లి వెంకటేశ్వర్లు, కూచిపూడి అప్పారావు, గాజుల పరుపు ఎలమంద... తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ.

కార్యక్రమంలో పాల్గొన్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఎస్ జి టి ఉపాధ్యాయులు సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాల అభివృద్ధి మరియు హెచ్ఎం తో సమన్వయంతో ఉండి గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కు విద్యాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై శిక్షణ అందిస్తున్నట్లు ఈ శిక్షణను ఎస్జిటి ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

శనివారం భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాల లో ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి హెచ్ఎం మరియు విద్యార్థులతో ఏ విధముగా సమన్వయం చేసుకొని విద్య బోధించాలో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సామర్థ్య నిర్మాణ శిక్షణ ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన కోరారు. అలాగే జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న గిరిజన చిన్నారుల మొదలుకొని ప్రైమరీ పాఠశాలల వరకు విద్యా భ్యాసం మెరుగు పరచడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి ఎస్ జి టి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా జిపిఎస్ పాఠశాలల్లో చదివే గిరిజన చిన్నారులతోపాటు ప్రైమరీ పాఠశాల ల్లో చదివే పిల్లలకు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ లోని గణితం ఇంగ్లీష్ తెలుగు పదాలు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. హిందీ, ఇంగ్లీష్, తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 200 మంది ఉపాధ్యాయులు, 10 మంది డి. ఆర్. పీలు పాల్గొన్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు మరియు ఎస్జిటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి..



**తల్లాడ నవంబర్ 22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బరిలో తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి పోటీ చేయనున్నారు. తల్లాడ జనరల్ స్థానానికి కేటాయించడంతో ఆయన తల్లాడ సర్పంచ్ సీటుపై పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. గతంలో వార్డు సభ్యులుగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులుగా, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులుగా, నీలాద్రి దేవాలయ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లాడ పంచాయతీలో అందరికీ సుపరిచితుడుగా, సౌమ్యుడుగా పేరుగాంచిన ఆయన ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటున్నాడు. పంచాయతీ పరిధిలో అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు తత్స సంబంధాలు ఉండటంతో పోటీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపు తీసుకొచ్చాడు. ఆనాడు భారీగా ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలు తరలించి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అనుచరుడుగా పని చేశారు. ఆయనపై ఉన్న నమ్మకాన్ని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు కూడా గుర్తించి నీలాద్రి ఆలయ డైరెక్టర్ పదవిని అప్పగించారు. తల్లాడ పంచాయతీలో మంచి పేరు, ప్రఖ్యాతలు కలిగిన నాగిరెడ్డి సర్పంచిగా పోటీ చేస్తే ఎలా ఉంటుందో మరికొద్ది రోజుల్లో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక వితరణ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 22,**జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో డి . సత్య నారాయణ రావు ఎక్స్ డైరెక్టర్ సింగరేణి కాలరీస్ వారు సుమారు 5000 వైద్యానికి (డాక్టరేట్) సంబంధించిన పుస్తకాలు మరియు ఇంజనీరింగ్ కి సంబంధించిన పుస్తకాలు విలువచేసే పుస్తకములను గ్రంథాలయాని కి వితరణగా ఇచ్చి ఉన్నారు వారికి గ్రంథాలయం తరపున చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల పాఠకులు పాల్గొన్నారు.

# మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల లో వ్యాసరచన మరియు వాకృత్వం పోటీలు....



మహిళా విద్య సాధికారత...

మాదకద్రవ్యాలు నిషేధం ...

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంలో చేర్చుట...

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి..**చింతకాని మండలం నాగులవంచ జూనియర్ కళాశాలలో స్వేరోస్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ దివాస్ సందర్భంగా వ్యాసరచన మరియు వాకృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర అధ్యక్షులు శ్యామ్ సుందర్ ఇమ్మడి శివకృష్ణన్ ఎన్నారై వారి తండ్రి ఇమ్మడి కాశయ్య మరియు మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ పాల్గొన్నారు. ఇమ్మడి కాశయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో కలిగిన విద్యను అభ్యసించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలని మంచి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులు గర్వపడేలాగా ఉండాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ అధ్యక్షులు శ్యామ్ సుందర్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లారని ఎంతోమంది డాక్టర్లను ఇంజనీర్లుగాను తయారు చేశారని చెప్పారు. క్రమశిక్షణతో కలిగిన విద్యతో ఆకాశమే హద్దుగా ఎదగాలని చెప్పారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రజ్ఞా దివాస్ జరుపుకుంటున్నామని భవిష్యత్తులో కళాశాలలో అనేక పోటీలు స్వేరోస్ నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముఖేష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు మాగి ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని మా ఫౌండేషన్ సహకారం కళాశాలకు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.ఈ పోటీలో విజేతలు బాలికల విభాగం మొదటి బహుమతి అనూష ద్వితీయ హర్షిని తృతీయ బహుమతి పూజ, బాలులు విభాగంలో డి సాయి కుమార్ ఎం సతీష్ కె రాజేష్ జి గణేష్, పల్లవి సుశాంత్ కిరణ్ విజేతలకు ఇమ్మడి కాశయ్య మాగి ముఖేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర స్వారు అధ్యక్షులు శ్యామ్ సుందర్ ఇమ్మడి కాశయ్య మరియు మాగి ముఖేష్ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ మల్లయ్య స్వేరోస్ కమిటీ సభ్యులు మాతంగి రాజేష్ ముస్తఫా రవి కుమార్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 49మంది లబ్ధిదారులకు రూ. 19.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... "కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, జడల నగేష్ గౌడ్, సైపుద్దీన్ , విక్రమ్ రెడ్డి, ముక్కపాటి నాగేశ్వరరావు, సిరిగద్దె ఉపేందర్, చీమ్లా నాయక్, తవడబోయిన కృష్ణ, సురేష్, రంగాపురం వీరన్న గౌడ్, లక్ష్మయ్య, రమేష్, గణేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సి కె న్యూస్ ప్రతినిధి:**రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారె మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శు భ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు. చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులతోనే అభివృద్ధి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం మండలం శివాయిగూడెం నుంచి మంచుకొండ వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి రఘునాథపాలెం,** రహదారులతోనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో మంచుకొండ నుండి శివాయిగూడెం వరకు రు. 3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం తరపున పుట్టింటి సారె మాదిరి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి, చీర అందజేయాలని అన్నారు. పండుగలా గ్రామాల్లో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు.

ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వం బాధ్యత అని మంత్రి తెలిపారు. ప్రతి ఇల్లు శుభ్రంగా ఉన్నట్లే ప్రతి ఊరు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఊరు శుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు.

చీడ పీడలు లేకుండా, కోతుల బెడద లేకుండా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి అన్నారు. పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇ ఇ లు పుష్పలత, వాణిశ్రీ, ఎలక్ట్రిసిటీ డిఇ రామారావు, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా బాల్య కుటుంబ సభ్యుల పరామర్శించిన పొదెం వీరయ్య...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**

భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కీర్తిశేషులు భూక్యా బాల్య అకాల మరణం కు సంతాపం తెలియచేయడానికి, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య వారి ఇంటికి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన భూక్యా బాల్య మరణం భద్రాచలం పట్టణానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. వారి కుమారుడు భూక్యా కిరణ్ కి ధైర్యం చెప్పి, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తరువాత కీర్తిశేషులైన భూక్యా బాల్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా వెంకన్న, తమ్మల్ల వెంకటేశ్వర్లు, రౌతు నరసింహారావు, బానోత్ రాము, కొల్లపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు, శీలం రామ్మోహన్ రెడ్డి, కాపుల శ్రీను (యేసు), బసవరాజు, లచ్చిరాం, బాలు, భాను తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకిలో మెరిసిన ఎక్సలెంట్ ఈ.ఎం. హై స్కూల్ విద్యార్థులు.

విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ భాను ఖాన్, కరెస్పాండెంట్ జే.ఎం ఖాన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 22,**జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో బొంబాయి కాలనీలోని ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి అందరి ప్రశంసలు అందుకున్నారు.పాఠశాలకు చెందిన విద్యార్థులు యశ్విత, సంహిత, లోహిత్ చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించారు. విజేతలకు మణుగూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ. నాగశ్రీ, డాక్టర్ బాలకృష్ణ చేతుల మీదుగా మొదటి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ, ఇటువంటి పోటీలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి సాధించడం ద్వారా విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం గర్వపడేలా చేశారని అన్నారు. విద్యార్థుల విజయంపై ఎక్సలెంట్ ఈ.ఎం హై స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విజేతలకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వాహకులు, జనవిజ్ఞాన వేదిక తెలంగాణ మణుగూరు మండల కోఆర్డినేటర్ మీరా హుస్సేన్ అభినందనలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లా సీకే న్యూస్** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ ఆరవ వార్డుకు చెందిన డాకూరి మరియమ్మ అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించగా వార్త తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ డాకూరి మరియమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగళపల్లి మల్లయ్య రాయిశెట్టి ఉపేందర్ ఎర్ర రాజు కుటుంబ సభ్యులు డాకూరు వీరస్వామి డాకురు ఎలమంద డాకూరి రాజు డాకురు లక్ష్మి డాకూరి సుగుణ కూతుళ్లు తదితరులు బంధుమిత్రులు పాల్గొన్నారు

## వెలిగండ్ల మండలం మోగల్లూరు గ్రామంలో డ్రైనేజ్ క్లీనింగ్



**వెలిగండ్ల మండలం, సీకే న్యూస్** వెలిగండ్ల మండలం మొగల్లూరు గ్రామంలో గౌరవనీయ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలలో డ్రైనేజీల పూడికలు తొలగించే పనులు వేగంగా జరుగుతున్నాయి. స్థానిక ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా, వర్షాకాలంలో నీరు నిల్వలు, దుర్వాసన సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణలో పారిశుధ్యం సిబ్బంది యంత్రాంగంతో పూడిక తీయడం, చెత్త తొలగించడం వంటి పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు

## సాహెబ్ నగర్ ఆర్యభట్ట ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్..

- హాజరైన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సీకే న్యూస్** బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ఆర్యభట్ట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఇలాంటి సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల మనోవికాసానికి, సృజనాత్మకత పెంపొందించుకోవడానికి ఎంతో దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ ప్రాజెక్ట్ వర్క్లను పరిశీలించిన కార్పొరేటర్, వాటి పనితీరును విద్యార్థుల నుంచే తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాధురి దేవి, ఝాన్సీ రాణి, అక్షయ, అక్షిత, ప్రియాంక, హెన్న, అంజలి, మౌనిక, శిల్పా, బాలమణి, అభిషేక్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడపాలి




- మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్
- దిశా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**సి కె న్యూస్ ప్రతినిధి వరంగల్:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. .

ముందుగా, ఇటీవల డిల్లీ లో దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి– 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు కేంద్ర మంత్రి సి. ఆర్. పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన విషయమై దిశ వేదికగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లు శాలువలు కప్పి అభినందించారు. జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత జాన్ మాసంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశా సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధులు నియోజక వర్గాల వారీగా గ్రామాలలోని వివిధ సమస్యలను మహబూబాబాద్ ఎంపీ సమక్షంలో పరిష్కరించిన అంశాలను క్లుప్తంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల , జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, జిడబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, 15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్ (%వ% – నామ్), ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జీ పి), శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటికి కేటాయించే నిధులతో కొనసాగుతున్న పనులపై క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రప్రభుత్వం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. ఇప్పటివరకు ఉన్న పురోగతి సమీక్షించి కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నాయి.. అవి ప్రజలకు గ్రౌండింగ్ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు...

కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబాలకు, గిరిజన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అమలయ్యే విధంగా చూడాలని అన్నారు.

పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ హాస్టల్స్లో వేడి నీటి కోసం గీజర్లు లేని హాస్టల్స్ జాబితాను పంపితే, త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఎస్ సి, ఎస్ టి, బి సి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వద్ద ఖాళీగా ఉన్న భూములను కూరగాయల సాగుకు లీజు మీద ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా పండించిన కూరగాయలను ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు సరఫరా చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింతమంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 275వ ఆర్టికల్ కింద గిరిజన అభివృద్ధికి మరిన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, వరంగల్ జిల్లా పరిపాలన షెడ్యూల్డ్ ట్రైబ్ సంక్షేమానికి మంచి ప్రణాళికలు రూపొందించినందున, వాటిని కేంద్రానికి పంపించి ప్రత్యేక బడ్జెట్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మహిళా %–% శిశు సంక్షేమశాఖకు కూడా ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఎంజిఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పరిచి, సామాజిక సేవ దృక్పథం ఉన్న వ్యక్తులను కమిటీ మెంబర్లుగా ఎంపిక చేసి అందరికీ అందుబాటులోకి వైద్య సేవలు ఉండేలా షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అంధించాలని ఎం జి ఎం సూపర్డెంట్ ఆదేశించారు తెలంగాణలోనే కాదు, పొరుగు రాష్ట్రం ఛత్తీస్గఢ్ నుండి కూడా పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చికిత్స పొందుతున్నందున వైద్యసేవలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలోఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ కొత్త సారథులకు మంత్రి పొంగులేటి అభినందన...!

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) అధ్యక్షుల నియామకంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కొత్త అధ్యక్షులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు శనివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా తోట దేవి ప్రసన్నను, ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతి సత్యనారాయణను ఏఐసీసీ ప్రకటించింది. అలాగే ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడిగా దీపక్ చౌదరి నియమితులయ్యారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఈ కొత్త నాయకత్వం కీలక పాత్ర పోషించాలని మంత్రి పొంగులేటి సూచించారు. పార్టీ కార్యకర్తలను సమన్వయ పరచుకుని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకువెళ్లడంపై దృష్టిసారించాలన్నారు.



## జిల్లాలో తపాలా, రైల్వే శాఖల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీకే న్యూస్** జిల్లాలో తపాలా, రైల్వే శాఖలకు సంబంధించి ఉన్న భూసమస్యలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తహాసీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎల్బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్, ఐఎఎస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గల తపాల, రైల్వే శాఖలకు సంబంధించిన భూ సమస్యలను, అదేవిధంగా నిర్మాణాలకు సంబంధించి భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారితో సమన్వయం చేసుకుంటు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తహాసీల్దార్లను అదేశించారు. తపాల శాఖ ఉన్నతాధికారులు, రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని భూ సమస్యలకు సంబంధించిన వివరాలను కలెక్టరుకు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భూభారతి, సాదాబైనామ,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు తహాసీల్దార్ల ఆన్ లైన్ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి పిటిషన్లు వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు శాఖకు సబ్ స్టేషన్ నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి వారితో సహకరించాలని కలెక్టరు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని, సమస్యాత్మకమైన కేసులను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి కలెక్టర్లు మోక్షిత, బరిరా ఫరీద్, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# 'కాంతార' తరహాలో - పౌజీ - రిలీజ్!



విజయం రెట్టించిన ఉత్సాహాన్ని అందిస్తుంది. ఎన్ని రకాల ఐడియాలైనా కల్పిస్తుంది. చాలా వరకూ సినిమా సీక్వెల్స్ ఐడియాలు అన్నవి సక్సెస్ నుంచే పుడతాయి. చాలా అరుదుగానే ఒకే కథను రెండు భాగాలుగా చెప్పాలనుకునే వారుంటారు. ఆ తరహా నిర్ణయాలు కూడా ఇనిస్టెంట్ గా జరుగుతుంటాయి. కానీ సక్సెస్ నుంచి తీసుకునే నిర్ణయాలు ఇంకాస్త లోతుగా కనిపిస్తుంటాయి. %-%కాంతార%-% సౌత్ లో అంత పెద్ద విజయం సాధిస్తుందని రిషబ్ శెట్టి ఎంత మాత్రం ఊహించలేదు. ఓ చిన్న చిత్రంగా రిలీజ్ అయి పెద్ద విజయం సాధించింది.

**కొన్ని లీడ్స్ తప్ప అంతా కొత్తగానే:**

తెలుగు ఆడియన్స్ కు అంత గొప్ప గా కనెక్ట్ అవుతుందని అతడు ఏమాత్రం ఊహించలేదు. కట్ చేస్తే కోట్ల వసూళ్లను తెలుగు మార్కెట్ నుంచే రాబట్టింది. -కాంతార-లో రిషబ్ చెప్పిన కథకు చాలా చరిత్ర ఉంది. అందులో ఓ చిన్న భాగాన్ని మాత్రమే ఓ సాధారణ చిత్రంగా చేసాడు. కానీ ఆ సక్సెస్ రిషబ్ ఐడియాలజీలో ఎన్నో మార్పులు తీసుకొచ్చింది.-కాంతార చాప్టర్ వన్- అంటూ ప్రీక్వెల్ గా మరో కథతోనూ గ్రాండ్ సక్సెస్ అయ్యాడు. నిజానికి ఈ రెండు కథల్లో కొన్ని లీడ్స్ తప్ప మిగతా అంతా కొత్త కథే. రెండు కథలకు సంబంధం లేకుండానే ఉంటంది.

**హను కూడా అలాగే ఆలోచిస్తున్నాడా:**

కానీ -కాంతార - కు ముందు కథ అంటూ ప్రీక్వెల్ గా ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఇక్కడ అతడు %-%కాంతార%-% ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసుకున్నాడు? అన్నది క్లియర్. ఎందుకంటే %-%కాంతార- రిలీజ్ అయిన కొన్ని రోజుల తర్వాత ప్రీక్వెల్ అనౌన్స్ మెంట్ చేసారు. అంతవరకూ ప్రీక్వెల్ ఉంటుందని ఎవరికీ తెలియదు. తాజాగా ఇదే తరహాలో -పౌజీ%-% కథని కూడా దర్శకుడు హనురాఘవపూడి చెప్పే ప్రయత్నం చేస్తున్నాడు. హను %-%పౌజీ%-% విషయంలో ధైర్యమైన నిర్ణయమే తీసుకుంటున్నాడ అన్న వార్త వెలుగులోకి వస్తోంది. %-%పౌజీ%-% ఇంకా రిలీజ్ అవ్వలేదు. వచ్చే ఏడాది ఆగస్టులో రిలీజ్ అవుతుంది.

**ఆ డైరెక్టర్ పై అదో మచ్చ:**

అది విజయం సాధిస్తుందా? లేదా? రిలీజ్ తర్వాత డిసైడ్ అవుతుంది. కానీ %-%పౌజీ 2%-% గా %-%పౌజీ ప్రీక్వెల్%-% కథను చెప్పేం దుకు రెడీ అవుతున్నాడు? అన్నది తాజా సమాచారం. అయితే ఈ ప్రకటన ఇంకా అధికారికంగా రాలేదు. రిలీజ్ అయ్యే వరకూ కూడా హను రాఘవపూడి అంత ధైర్యం చేయకపోవచ్చు. %-%పౌజీ%-% సక్సెస్ అవుతుందా? ఫెయి లవుతందా? అన్నది రిలీజ్ తర్వాత తేలే అంశం. సక్సెస్ అయితేనే %-%పౌజీ%-% కి పీక్వెల్ ఛాన్స్ ఉంటుంది. చేయడానికి ప్రభాస్ కూడా ముందుకొస్తాడు. లేదంటే? ఫ్లాప్ సినిమాకు ప్రీక్వెల్ ఏంటనే విమర్శ ఎదుర్కోక తప్పదు. ప్రస్తుతం బాలీవుడ్ దర్శకుడు ఆయాన్ ముఖర్జీ ఇలాంటి విమర్శలే ఎదుర్కుంటున్నాడు. %-%బ్రహ్మాస్త్ర%-% రిలీజ్ కు ముందే రెండు భాగాలంటూ ప్రకటించాడు. కానీ మొదటి భాగమే ఫెయిలైంది. భారీ ఓపెనింగ్స్ తప్ప పెట్టుబడి కూడా తీసుకురాని చిత్రంగా మిగిలిపోయింది. అప్పటి నుంచి %-%బ్రహ్మాస్త్ర-2%-% ఉంటుందా? ఉండదా? అన్న దానిపై రకరకాల ప్రచారం జరుగుతోంది.

## వెండి తెరపై ఊపు తెచ్చే దేవుళ్లు వీళ్లే!

ఒకప్పుడు దేవుళ్ల నేపథ్యంలో సినిమా అంటే? ఆ దేవుడి పాత్రను ఓ స్టార్ హీరో పోషించేవాడు. దేవుడి పాత్ర లో..ఆహార్యంలో ఆ నటుడు అంతే ఒదిగిపోయేవాడు. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, చిరంజీవి, నాగార్జున లాంటి స్టార్లు భక్తి నేపథ్యంలో కొన్ని సినిమాలు చేసారు. పాత్రలకు తగ్గట్టు ఆ దేవుడు రూపంలోనూ ఒదిగిపోయేవారు. బాలకృష్ణ, వెంకటేష్ లాంటి లాంటి స్టార్లు మాత్రం వెండి తెర పై దేవుడు అవతారం ఎత్తలేదు. ఆ తర్వాత తరం నటులు కూడా అలాంటి సాహసం చేయలేదు. సినిమా కథల ట్రెండ్ మారడంతో? వెండి తెరపై దేవుడు పాత్రలు కనుమరుగైపోయాయి.

**అఘోరగా బాలయ్య విశ్వరూపం:**

అయితే బాలయ్య మాత్రం %-%అఖండ%-% చిత్రంలో అఘొర లాంటి పాత్రతో ప్రేక్షకులకు కొత్త వినోదాన్ని పంచారు. తాజాగా %-%అఖండ 2%-% శివ తాండవంలోనూ అఘోర పాత్ర సినిమాకే హైలైట్ గా నిలుస్తుందని తేలిపోయింది. అఘోర శక్తి సామర్ధ్యాలు ఎలా ఉంటాయి? అన్నది దర్శకుడు బోయపాటి తనదైన శైలిలో చెప్పబోతున్నాడు. అఘోర 2.0 ఓ రేంజ్ లో ఉండబోతుంది. రామాయణం, భాగవతం లాంటి ఇతిహాసాల ఆధారంగా బోయపాటి అఖండ 2 కథను సిద్ధం చేసుకున్నాడు. అలాగే ఎస్ ఎస్ ఎంబీ 29 %-%వారణాసి - లో మహేష్ రాముడి పాత్రలో కనిపించబోతున్నాడు.

**రాముడి పాత్రే హైలైట్:**

రాముడి శక్తి సామర్ధ్యాల ఆధారంగా రాజమౌళి ఆ పాత్రను డ్రెమటైజ్ చేస్తున్నాడు. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ అయినా? రామాయణం ఆధారంగానే విజయేంద్ర ప్రసాద్ కథ సిద్ధం చేసారు. హీరో పాత్రను రామతత్వం నుంచే తీసుకున్నారు. గ్లోబల్ స్థాయిలో ఈ సినిమా రిలీజ్ ప్లానింగ్ జరుగుతోంది. అలాగే బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ -రామాయణం- తెరకెకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. రణబీర్ కపూర్ రాముడి పాత్రలో, సాయి పల్లవి సీత పాత్ర లో రూపొందుతున్న చిత్రమిది. ఇప్పటికే మొదటి భాగం -రామాయణం- షూటింగ్ పూర్తయింది.

**ఇతిహాస పురాణాల ఆధారంగానే:**

ప్రస్తుతం రెండవ భాగం షూటింగ్ జరుగుతుంది. అలాగే -మిరాయ్- కి సీక్వెల్ గా -మిరాయ్ జైత్రయాత్ర- రెడీ అవుతుంది. ఇందులో తేజ సజ్జా హీరోగా నటిస్తున్నాడు. ఇందులోనూ దైవం హైలైట్ అవుతుంది. ఇంకా చందు మొండేటి -వాయుపుత్ర- చిత్రాన్ని యానిమేషన్ లో రూపొందిస్తున్నాడు. ఈ కథకు మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంది. రియల్ పాత్రల తరహాలో యానిమేషన్ పాత్రలు కూడా ప్రేక్షకుల్ని ఎంతగానో ఎంగేజ్ చేస్తున్నాయి. దీంతో ఈ సినిమా రిలీజ్ పైనా ఆసక్తి నెలకొంది. అలాగే -హనుమాన్- కి సీక్వెల్ గా -జైహనుమాన్-రూపొందుతుంది. ఇందులో హనుమాన్ పాత్రలో రిషబ్ శెట్టి నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదీ రామాయణం ఆధారంగానూ తీసుకున్న కథ. అలాగే తమిళ చిత్రం -ముకుత్తి అమ్మన్-కల్కి 2-మహాకాళీ- లాంటి చిత్రాల్లో పాత్రలు కూడా ఇతిహాస పురాణాల ఆధారంగానే తీసుకుంటున్నారు.

# చందమామలా ఆకట్టుకుంటున్న చాందిని!



చేసేది తక్కువ సినిమాలే అయినా.. అటు అతిథి పాత్రలలో కాసేపు కనిపించినప్పటికీ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది చాందిని చౌదరి. నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాలో శివాని పాత్రతో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో చేసింది గెస్ట్ పాత్ర అయినా తన పాత్రతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు సంతాన ప్రాప్తిరస్తు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. నవంబర్ 14వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెంచడానికి ఇటు సోషల్ మీడియాలో ప్రమోషనల్ కార్యక్రమాలు చేపట్టింది ఈ ముద్దుగుమ్మ.అందులో భాగంగానే తాజాగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన చాందిని.. సాంప్రదాయమైన చుడీదార్ లో కనిపించి అందరి మనసులు దోచుకుంది. సాంప్రదాయంగా గ్రీన్ కలర్ చుడీదార్ ధరించి.. జుట్టును కాస్త స్టైల్ చేసి వదిలేసిన ఈమె.. చెవులకు పెద్ద చెవి పోగులు పెట్టుకొని.. తన అందాన్ని మరింత మార్చుకుంది. ఇక మెడను బోసిగా ఉంచిన ఈమె అలా సింపుల్ లుక్ తో అందరి హృదయాలను ఆకట్టుకుంది అని చెప్పవచ్చు. తాజాగా చాందిని చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.చాందిని చౌదరి తాజాగా నటిస్తున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమా విషయానికి వస్తే.. విక్రాంత్, చాందిని జంటగా నటిస్తున్న ఈ సినిమాను మధుర ఎంటర్టైన్మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరి ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా మొదటి పాట ' తెలుసా నీకోసమే' లిరికల్ సాంగ్ ను ప్రొడ్యూసర్ సురేష్ బాబు గెస్ట్ గా వచ్చి రిలీజ్ చేశారు. డైరెక్టర్ అజరు అరసాడ ఈ పాటను చాలా అద్భుతంగా కంపోజ్ చేయగా.. శ్రీమణి లిరిక్స్ అందించారు. తన అద్భుతమైన గాత్రంతో పాట పాడి శ్రోతలను అలరించారు.కేటుగాడు సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన చాందిని కలర్ ఫోటో సినిమాతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత సమ్మతమే, గామి వంటి చిత్రాలలో నటించిన ఈమె విశాఖపట్నంలో పుట్టి బెంగళూరులో ఇంజనీరింగ్ పూర్తి చేసింది. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా కెరియర్ ఆరంభించిన ఈమె.. షార్ట్ ఫిలిమ్స్ క్వీన్ అనే బిరుదును కూడా దక్కించుకుంది. 1991 అక్టోబర్ 23న జన్మించిన చాందిని షార్ట్ ఫిలిమ్స్ ద్వారానే తన నటనను ప్రూవ్ చేసుకొని ఇప్పుడు హీరోయిన్ గా చలామణి అవుతుంది. ఇక త్వరలో రాబోతున్న సంతాన ప్రాప్తిరస్తు సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో చూడాలి.